Digital, tmedia.net.in

# టీ-మీడియా

మెయిన్ ఎడిషన్

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 316
పేజీలు : 3
శుక్రవారం 19.06.2026

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## డిజిటల్ గవర్నెన్స్‌కు తెలంగాణ సర్కార్ శ్రీకారం.

- ట్యాబ్‌లతోనే మంత్రివర్గ సమావేశాలు!



**టీ మీడియా జూన్18, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ ప్రభుత్వం డిజిటల్ పాలన వైపు మరో కీలక అడుగు వేసింది. రాష్ట్ర మంత్రి వర్గ సమావేశాలను పూర్తిగా పేపర్‌లెస్ విధానంలో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రుల ప్రత్యేక సమావేశంలో తెలంగాణ డిజిటల్ కేబినెట్ అమలుకు అధికారికంగా ఆమోదం లభించింది. ఈ సందర్భంగా ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు అన్ని శాఖల మంత్రులకు ప్రత్యేక ట్యాబ్‌లను అందజేశారు. ఇకపై కేబినెట్ సమావేశాలకు సంబంధించిన ఎజెండా, నోట్లు, నిర్ణయాలు, సంబంధిత పత్రాలు అన్నీ ఈ డిజిటల్ ప్లాట్‌ఫారమ్ ద్వారానే మంత్రులకు అందుబాటులో ఉండనున్నాయి. డిజిటల్ కేబినెట్ వ్యవస్థ అమలు తీరును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఈ విధానం ద్వారా పేపర్ వినియోగం పూర్తిగా తగ్గడంతో పాటు నిర్ణయాల ప్రక్రియ మరింత వేగవంతం అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం పెరగడంతో పాటు సమాచారం భద్రత కూడా మెరుగుపడనుంది. పర్యావరణ పరిరక్షణ, పారదర్శకత, సాంకేతికత ఆధారిత పరిపాలన లక్ష్యాలతో తెలంగాణ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది. పేపర్‌లెస్ గవర్నెన్స్‌లో భాగంగా తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్ర పరిపాలనలో ఆధునిక సాంకేతికత వినియోగానికి మరో మైలురాయిగా నిలవనుంది.

## 30న మధిరలో..

# రైతు భరోసా విడుదల



- 7 రకాల సన్నాలకు బోనస్
- కేబినెట్ అనధికార సమావేశం

**టీ మీడియా జూన్18, హైదరాబాద్ బ్యూరో :** సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ అనధికార సమావేశంలో రైతు భరోసా సహా పలు అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వానాకాలం సాగుకు రైతు భరోసాను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఈ నెల 30 నుంచి రైతు భరోసా నిధులను విడుదల చేయాలని మంత్రివర్గ అనధికార సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. హైదరాబాద్? మెట్రో రైలు, ధాన్యం కొనుగోళ్లపై, కేంద్ర ప్రభుత్వ వైఖరిపై సీఎం, మంత్రులు చర్చించారు. ఈ నెల 30న మధిరలో బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించారు. సమావేశం అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రులు మీడియాకు వివరించారు.

### ఈ నెల 30న రైతు భరోసా నిధులు విడుదల

వానాకాలం రైతు భరోసా నిధులు విడుదల చేయాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు మంత్రి ఉత్తమ్? కుమార్ రెడ్డి తెలిపారు. ఈ నెల 30న మధిరలో జరిగే భారీ బహిరంగ సభలో రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. ఏడు రకాల సన్న రకాల వడ్లకు బోనస్? ఇవ్వాలని నిర్ణయించినట్లుగా వివరించారు. యాసంగి సీజన్?లో సుమారు 80 లక్షల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపిన ఆయన, కేంద్రం మొత్తం ధాన్యం కొనుగోలు చేయాలని మంత్రుల సమావేశంలో డిమాండ్ చేసినట్లు వివరించారు. వానాకాలంలో ఎరువుల కోటాను వెంటనే విడుదల చేయాలని కోరుతూ దిల్లీకి వెళ్లి కేంద్రాన్ని కలవాలని నిర్ణయించినట్లు ఉత్తమ్? కుమార్ రెడ్డి వెల్లడించారు. రామగుండంలో ఉత్పత్తయ్యే ఎరువుల్లో అత్యధికంగా రాష్ట్రానికే కేటాయించాలన్నారు. హైదరాబాద్? మెట్రో రెండో దశకు అనుమతి ఇవ్వాలని కేంద్రానికి వినతి పత్రం సమర్పిస్తామని తెలిపారు. కేంద్రంపై ఒత్తిడి తీసుకు వచ్చేందుకు బీజేపీ ఎంపీలు కలిసి రావాలని కోరారు. ఇకపై డిజిటల్ కేబినెట్ సమావేశాలు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు.

### ధాన్యం సేకరణపై కేంద్రంపై ఒత్తిడి తెస్తాం

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎల్?నినో ప్రభావం రాష్ట్రంపై ఎక్కువగా ఉండొచ్చని వాతావరణ శాఖ హెచ్చరిస్తోందని తెలిపారు. వ్యవసాయ అధికారుల సూచనలతో విత్తనాలు వేయాలని రైతులను కోరుతున్నామన్నారు. ఎరువుల పంపిణీ, ధాన్యం సేకరణపై కేంద్రంపై ఒత్తిడి తెస్తామని స్పష్టం చేశారు. లక్షమెట్రిక్ టన్నుల కంటే ఎక్కువ యూరియాను కేంద్రం పంపించలేదన్నారు. తెలంగాణలో పండిన పంటలను కొనుగోలు చేయట్లేదని ఆక్షేపించారు. 17 లక్షల మెట్రిక్ టన్నులు తాము కొనుగోలు చేస్తే కేంద్రం ఇంకా కొనుగోలు చేయట్లేదన్నారు. తాము డిమాండ్ చేసినట్లు యూరియా రాకపోతే ఉద్యమం ద్వారానైనా సాధిస్తామన్నారు. కేంద్రం ఎంఎస్‌పీ ప్రకటించి చేతులు దులుపుకొని రాష్ట్రంపై భారం వేస్తోందన్న మంత్రి తుమ్మల, దిల్లీ వెళ్లి కేంద్రమంత్రులను కలవాలని నిర్ణయం తీసుకున్నామని వివరించారు. మంత్రులు, అన్ని పార్టీల శాసనసభా పక్ష నేతలతో దిల్లీకి వెళ్తామని తెలిపారు. రామగుండం ఎరువులు ఇతర రాష్ట్రాలకు పంపించి రాష్ట్రాన్ని ఇబ్బంది పెట్టడం సరికాదని ఆయన హితవు పలికారు. ఇక్కడి ఎరువుల కోసం అవసరమైతే ప్రభుత్వం తరఫున ఉద్యమం చేపడతామన్నారు.

### వీబీజీ రామ్‌జీ పథకంపై నిరసన

మంత్రి సీతక్క మాట్లాడుతూ వీబీజీ రామ్?జీ జులై 1 నుంచి అమలు చేయాలని కేంద్రం ఒత్తిడి చేస్తుందని వివరించారు. ఆ పథకంపై నిరసన తెలపాలని నిర్ణయం తీసుకున్నట్లుగా చెప్పారు. వీబీజీరామ్?జీపై నలుగురు మంత్రులతో కేబినెట్ సబ్? కమిటీ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఆ పథకంతో జరిగే నష్టాన్ని మంత్రివర్గ ఉపసంఘం అధ్యయనం చేస్తుందని చెప్పారు.

## రుణం మంజూరులో జాప్యం



- ప్రభుత్వంపై రోజుకు రూ.2.5 కోట్ల వడ్డీ భారం

**టీ మీడియా జూన్18, హైదరాబాద్ బ్యూరో :** హైదరాబాద్ మెట్రో రైలు మొదటి దశను స్వాధీనం చేసుకునేందుకు మంజూరైన రూ.13,527 కోట్ల రుణ ఒప్పందం అమల్లో జాప్యం తెలంగాణ ప్రభుత్వానికి గుదిబండగా మారే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఒప్పందం కుదిరి ఇరవై రోజులు దాటినా ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్‌సీ) సదరు సొమ్ము విడుదల చేయడం లేదు. ఆలస్యానికి సాంకేతిక అంశాలు కారణమా, రాష్ట్ర ప్రభుత్వం ఆరోపించినట్లుగా రాజకీయ కోణమా అనేది పక్కనపెడితే రుణం మంజూరులో జాప్యంతో తెలంగాణ ప్రభుత్వంపై రోజుకు సరాసరిన రూ.రెండున్నర కోట్ల భారం పడుతోంది.

### రుణాలను రీషెడ్యూల్ చేయాలని నిర్ణయం

మెట్రో రైలు మొదటి దశను ఎల్అండ్‌టీ నుంచి స్వాధీనం చేసుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏప్రిల్ 29న ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే. రూ.1,461 కోట్ల ఈక్విటీ చెల్లించి 100 శాతం షేర్లను కొనుగోలు చేసింది. అప్పటివరకు హైదరాబాద్? మెట్రోపై ఉన్న రూ.13,538 కోట్ల అప్పును రాష్ట్ర ప్రభుత్వం పేరు మీదకు బదలాయించుకునేలా ఒప్పందం కుదిరింది. అయితే గతంలో మెట్రో నిర్మాణం కోసం సంస్థ తీసుకున్న అప్పుల తాలూకు వడ్డీ రేట్లు అధికంగా ఉండటంతో రుణాలను రీషెడ్యూల్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కాగా అంతమొత్తం రుణంగా ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఐఆర్ఎఫ్‌సీ ముందుకువచ్చింది. ఈ మేరకు హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ (హెచ్ఎంఆర్ఎల్), ఎల్ అండ్ టీ మెట్రోరైలు (హైదరాబాద్) లిమిటెడ్, ఐఆర్ఎఫ్‌సీ మధ్య గత నెల 25న దిల్లీలో త్రైపాక్షిక ఒప్పందం కుదిరింది. గత నెలాఖరు నాటికి రుణం మంజూరు అయితే జూన్ 1 నుంచి మెట్రో మొదటి దశ ప్రభుత్వం యాజమాన్యంలోకి రావడంతో పాటు వడ్డీ భారం తగ్గుతుందని తెలంగాణ ప్రభుత్వం అంచనా వేసింది.

### ఇప్పటికే రూ.130 కోట్ల వడ్డీ

మెట్రో స్వాధీన ఒప్పందం కుదిరిన ఏప్రిల్ 29 నుంచే అప్పులపై వడ్డీ భారాన్ని తెలంగాణ ప్రభుత్వం భరిస్తోంది. ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్‌సీ)తో ఒప్పందం, రుణ మంజూరు ప్రక్రియ 30 రోజుల్లో .

మిగతా 3లో..

## నకిలీ లాయర్లకు చెక్ పెట్టేందుకు 'డిజిటల్ రిజిస్ట్రీ' ఏర్పాటు

2లో..

## అప్పుల పెరుగుదల 352 శాతం

- ఎక్సైజ్ ఆదాయం పెరుగుదల 388 శాతం
- రాష్ట్రాల ఆర్థిక స్థితిగతులపై కాగ్? నివేదిక




**టీ మీడియా జూన్18, హైదరాబాద్ బ్యూరో :** దశాబ్ద కాలంలో రాష్ట్ర అప్పుల పెరుగుదల కంటే ఎక్సైజ్ ఆదాయంలో పెరుగుదల అధికంగా ఉంది. 2015-16 నుంచి 202-25 మధ్య రాష్ట్ర అప్పులు 352 శాతం పెరిగితే, ఎక్సైజ్ ఆదాయం ఏకంగా 388 శాతం పెరిగింది. పదేళ్లలో రిజర్వ్ బ్యాంకు నుంచి ప్రతి ఏటా చేబదుళ్లు తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం, 2024-25లో కేవలం రెండ్రోజులు మినహాయించి 363 రోజుల పాటు వేస్ అండ్ మీన్స్, ఓవర్ డ్రాఫ్ట్ సౌలభ్యాన్ని వినియోగించుకుంది.

### ఆర్‌బీఐపై ఆధారపడుతున్న తెలంగాణ

రాష్ట్రాల ఆర్థిక స్థితిగతులపై కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక కీలక అంశాలను వెల్లడించింది. సొంత పన్నుఆదాయాన్ని సమీకరించడంలో దేశంలో అగ్రరాష్ట్రాల సరసన తెలంగాణ నిలవగా, అప్పులు, వడ్డీ చెల్లింపులు, నగదు నిర్వహణ కోసం రిజర్వ్ బ్యాంకు నుంచి తీసుకునే చేబదుళ్లపై అధికంగా ఆధారపడుతోంది. 2024-25 రెవెన్యూ రాబడుల్లో 60 శాతం వరకు సొంత పన్ను ఆదాయం కలిగిన రాష్ట్రాల జాబితాలో తెలంగాణ చోటు దక్కించుకుంది. భూముల రిజిస్ట్రేషన్లు, జీఎస్టీ వసూళ్లు, మద్యం పన్నులు, వాహన పన్నులు, వాణిజ్య కార్యకలాపాల విస్తరణ ద్వారా తెలంగాణ గణనీయమైన సొంత ఆదాయ వనరులు అభివృద్ధి చేసుకున్నట్లు కాగ్ పేర్కొంది. అయితే దేశంలో రెవెన్యూ రాబడుల కంటే రెవెన్యూ వ్యయం అధికంగా చేసిన 15 రాష్ట్రాల్లో తెలంగాణ ఉంది. ఎక్సైజ్ ఆదాయంలో మన రాష్ట్రం దేశంలో ఆరో స్థానంలో ఉంది. 2024-25లో ఎక్సైజ్ ఆదాయం రూ.18,604 కోట్లుగా ఉంది. రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చిన పన్నేతర ఆదాయంలో 71 శాతం భూముల అమ్మకం ద్వారానే ఉంది. 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూ మిగులు ఉంటుందని అంచనా వేసినా, అందుకు భిన్నంగా రూ.9420 కోట్ల రెవెన్యూ లోటు నమోదైంది.

### గత పదేళ్లుగా చేబదుళ్లు తీసుకుంటున్నరాష్ట్రం

కాగ్ నివేదికలో ప్రధానంగా రాష్ట్ర నగదు నిర్వహణ చర్చకు వచ్చింది. ప్రభుత్వాలు కొన్ని సందర్భాల్లో తాత్కాలిక నగదు కొరత ఏర్పడితే రిజర్వ్ బ్యాంకు నుంచి వేస్ అండ్ మీన్స్ అడ్వాన్స్ రూపేణ స్వల్పకాలిక రుణాలు తీసుకుంటాయి. 2024-25లో దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాలు చేబదుళ్లు వినియోగించాయి. వాటిలో రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కలిసి మొత్తం వేస్ అండ్ మీన్స్, ఓవర్‌డ్రాఫ్ట్ వినియోగంలో 62 శాతం వాటా కలిగి ఉన్నాయి. అధికంగా పంజాబ్ 365 రోజులు ఆ సౌలభ్యాన్ని వినియోగించుకుంటే, తెలంగాణ 363 రోజులు, ఏపీ 357 రోజులు, కేరళ 325 రోజులు, రాజస్థాన్ 271 రోజులు వినియోగించుకున్నాయి. గత పదేళ్లలో ప్రతి ఏడాది రిజర్వు బ్యాంకు నుంచి చేబదుళ్లు తీసుకున్న తొమ్మిది రాష్ట్రాల్లో తెలంగాణ ఉంది.

### పెట్టుబడుల పరంగా ప్రధాన రాష్ట్రాల్లో ఒకటి

2024-25 రాష్ట్ర వ్యయంలో ఎక్కువ మొత్తం వివిధ సంస్థలకు గ్రాంట్లు, వేతన చెల్లింపులకే వెళ్లిందని కాగ్ నివేదిక వెల్లడించింది. 2024-25లో పెట్టుబడి వ్యయం కింద తెలంగాణ రూ.18,610 కోట్లు ఖర్చు చేసింది దేశవ్యాప్తంగా పెట్టుబడులపరంగా ప్రధాన రాష్ట్రాల్లో ఒకటిగా నిలిచింది. రాష్ట్ర మొత్తం మూలధనవ్యయంలో పెట్టుబడుల వాటా 45 శాతంగా నమోదైంది. ప్రధానంగా మౌలిక వసతులు, ప్రభుత్వ రంగ సంస్థల్లో ఈక్విటీ పెట్టుబడులు, డిపాజిట్లు, ఇతర దీర్ఘకాలిక ఆస్తుల సృష్టి కోసం మొత్తాన్ని ఖర్చు చేసినట్లు కాగ్ పేర్కొంది. రోడ్లు - భవనాలు, సాగునీటి ప్రాజెక్టులు, పట్టణ మౌలిక వసతుల అభివృద్ధిపై ఎక్కువగా ఖర్చు చేసిందని వివరించింది.

## పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించడం సాధ్యం కాదు

### ఇంధన ధరలపై కేంద్ర మంత్రి వివరణ

3లో..




# 3 రోజులపాటు రిజిస్ట్రేషన్ సేవలు బంద్



**టీ మీడియా జూన్18, హైదరాబాద్ బ్యూరో :** స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించి వెబ్?సైట్?, అనుబంధ ఆన్?లైన్? సేవల గురించి ఆ శాఖ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు కీలక ప్రకటన చేశారు. షెడ్యూల్ చేసిన సర్వర్ నిర్వహణ పనుల కారణంగా ఈ నెల 26 నుంచి 28 వరకు తాత్కాలికంగా సేవలు అందుబాటులో ఉండవని వెల్లడించారు. సుమారు ఐదు సంవత్సరాల తర్వాత ఈ సర్వర్ నిర్వహణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ నిర్వహణ పనుల అనంతరం సర్వర్ వ్యవస్థలు మరింత సజావుగా పనిచేయడం, భద్రతా ప్రమాణాలు బలోపేతం కావడం, సేవల నాణ్యత మెరుగుపడతాయని చెప్పారు.

**వరుస సెలవులు ఉన్నందునే**

నిర్దిష్ట తేదీలనే ఎంచుకోవడానికి గల కారణాలను ఐజీ వివరించారు. ఈ నెల 26న మొహర్రమ్, జూన్ 28న ఆదివారం కారణంగా ఈ రెండు రోజులు ప్రభుత్వ సెలవు ఉందని చెప్పారు. మధ్యలో ఉన్న శనివారం (జూన్ 27) ఒక్కరోజులో మాత్రమే ప్రభుత్వ పని దినంలో రిజిస్ట్రేషన్ సేవలకు అంతరాయం కలుగుతుందని చెప్పారు. సాధారణ ప్రజలకు అసౌకర్యం కలగకుండా సర్వర్? నిర్వహణ షెడ్యూల్?ను రూపొందించినట్లు తెలిపారు.ప్రజలు తమ రిజిస్ట్రేషన్ సంబంధిత పనులను ముందస్తుగా ప్రణాళిక చేసుకోవాలని, జూన్ 29వ తేదీ నుంచి అన్ని సేవలు యథావిధిగా పునఃప్రారంభమవుతాయని ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడించారు.

# తిరుమలలో పార్కింగ్ కష్టాలకు చెక్

- **మల్టీ లెవెల్ పార్కింగ్?కు టీటీడీ ప్రణాళిక**



**టీ మీడియా జూన్18, తిరుమల :** ఏడుకొండలవాడి దర్శనార్థం తిరుమలకు పోటెత్తుతున్న భక్తుల వాహనాలతో తిరుమల పుణ్యక్షేత్రం ట్రాఫిక్ రద్దీ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణపై అధికారులు దృష్టి సారిస్తున్నారు. కొండపై సుమారు 7 వేల వరకు వాహనాలకే పార్కింగ్ సదుపాయం ఉండగా ప్రస్తుతం రోజుకు వెయ్యి వరకు ద్విచక్ర వాహనాలు, ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాలు కలిపి 12 నుంచి 16 వేల వరకు తిరుమలకు చేరుకుంటున్నాయి. రద్దీ వేళల్లో వసతి గదుల కేటాయింపు కేంద్రాలైన సీఆర్వో, శ్రీపద్మావతి విచారణ కేంద్రం, ఎంబీసీ విచారణ కేంద్రం వద్ద పార్కింగ్ సరిపోవట్లేదు.మరోవైపు ఎస్వీ మ్యూజియం, తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రం, ప్రధాన కల్యాణకట్ట, అదనపు ఈవో కార్యాలయం, వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1 వద్ద పార్కింగ్ లేకపోవడంతో రోడ్ల పైనే వాహనాలు నిలుపుతున్నారు. లేపాక్షి కూడలి నుంచి ఎస్?ఎంసీ ఏరియా, అదనపు ఈవో కార్యాలయం, ఎంబీసీ, నారాయణగిరి, మ్యూజియం, మేదరమిట్ట, వరాహస్వామి, నందకం, రామ్?బగీచా వరకు వావానాలు నిండిపోతున్నాయి. దీంతో భక్తులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. బాలాజీ, రామ్?బగీచా బస్టాండ్లకు వచ్చే బస్సులతో పై ప్రాంతాలు మరింత రద్దీగా మారుతున్నాయి.

**3 వేల వాహనాలకు సరిపడా**

గతంలో తిరుమలలో 2 మల్టీలెవల్ పార్కింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అందులో ఒకటైన పీఏసీ-5 ప్రాంతాన్ని యాత్రికుల వసతి సముదాయంగా మార్చివేశారు. దీంతో ముళ్లగుంతలో మల్టీలెవల్ పార్కింగ్ ఏర్పాటుకు గల సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని టీటీడీ ఉన్నతాధికారులు నిర్ణయించినట్లు సమాచారం.ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, ఆలయానికి, సీఆర్వోకు చేరుకొనేందుకు సులభంగా ఉండటం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ స్థలం ఎంపిక చేసినట్లు తెలిసింది. దీనిపై పూర్తి స్థాయి పరిశీలన జరిపి అక్కడ దాదాపు 3 వేల వాహనాలకు చోటు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. మరోవైపు రింగురోడ్డులోని బాలాజీనగర్?కు సమీపంలో ఎలక్ట్రిక్ బస్?స్టేషన్?ను ఆర్టీసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నారు. ఈ పనులు పూర్తి చేసి ఎలక్ట్రిక్ వాహనాలను మాత్రమే తిరుమలకు నడపాలని ఆర్టీసీ భావిస్తోంది.

**ధర్మరథం బస్సులు పెంచేందుకు ప్రణాళిక**

ప్రస్తుతం తిరుమలలో 13 ఎలక్ట్రిక్ బస్సులు సేవలు అందిస్తున్నాయి. వాటితో రోజుకు 325 ట్రిప్పులు నడుపుతున్నారు. వీటికి అదనంగా మరో 4 బస్సులు త్వరలో అందుబాటులోకి రానున్నాయి. ఈ మేరకు దాతలు టీటీడీ రవాణా శాఖను సంప్రదిస్తూ లేఖలు పంపుతున్నారు. త్వరలోనే వాటిని పరిశీలించి విరాళంగా అందించే వెసులుబాటు కల్పించనున్నట్లు టీటీడీ రవాణా ఇన్?ఛార్జి జీఎం లక్ష్మీప్రసన్న తెలిపారు. ప్రస్తుతం ఉన్న ధర్మపథం బస్సులను 25కు పెంచేందుకు టీటీడీ ప్రణాళికలను సిద్ధం చేస్తోంది.

# కోనసీమ జిల్లాలో దారుణం

- **యజమానిని చంపిన కూలీలు**



**టీ మీడియా జూన్18, కోనసీమ:** 'అన్నం పెట్టిన చేతినే కాలితో తన్నినట్లు'గా అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో ఘోర సంఘటన జరిగింది. గంజాయి మత్తు ఒక కుటుంబంలో విషాదాన్ని నింపింది. ఐ.పోలవరం మండలం కొత్తమురుముళ్ల గ్రామంలో ఆక్వా రైతు దాట్ల రామకృష్ణరాజు (68)ను అతని చెరువు వద్ద పని చేసే కూలీలు అత్యంత దారుణంగా హత్య చేసిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. కొన్ని ఏళ్లుగా కూలీలు మూడు పూటలా కడుపు నింపుకోవడంలో తోడ్పాటు అందించిన యజమాని, కుటుంబానికి అండగా నిలిచిన రైతు ప్రాణాలు కోల్పోవడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

**చెరువు పనుల వివాదం ఘర్షణకు దారి**

పోలీసుల వివరాల ప్రకారం, రామకృష్ణరాజు ఆక్వా చెరువులను నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. చెరువు వద్ద ఒడిశా ప్రాంతానికి చెందిన నలుగురు కూలీలు నివాసం ఉంటూ కాపలా పనులు చేస్తున్నారు. ఇటీవల చెరువు నిర్వహణ, పనుల విషయంలో రైతు, కూలీలకు మధ్య తరచూ విభేదాలు చోటు చేసుకున్నట్లు సమాచారం. ఇదే వివాదం చివరకు ఘర్షణకు దారి తీసి విషాదాంతమైంది.

**బండరాయితో దాడి, అనంతరం అమానుష చర్య**

ఘటన జరిగిన రోజు గంజాయి మత్తులో ఉన్న కూలీలు రైతుతో వాగ్వాదానికి దిగారు. ఆగ్రహంతో వారు రామకృష్ణరాజుపై బండరాయితో దాడి చేసినట్లు పోలీసులు గుర్తించారు. తీవ్ర గాయాలతో ఆయన అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది. అనంతరం నేరాన్ని దాచిపెట్టేందుకు అదే బండరాయిని మృతదేహం నడుముకు కట్టి చెరువులో పడేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ అమానుష ఘటన స్థానికులను దిగ్భ్రాంతికి గురి చేసింది.

**కుటుంబంలో తీరని విషాదం**

అనేక సంవత్సరాలుగా కష్టపడి ఆక్వా సాగు చేస్తున్న రామకృష్ణరాజు కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్నారు. ఆయన మరణవార్త తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. గ్రామస్థులు కూడా ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక చిన్న వివాదం ప్రాణం తీసే స్థాయికి చేరుకోవడం బాధాకరమని పేర్కొన్నారు.

**గంజాయి మత్తు తెచ్చిన ఘోర పరిణామం**


ఈ ఘటనలో గంజాయి మత్తు కీలక పాత్ర పోషించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మాదకద్రవ్యాల ప్రభావం వ్యక్తుల్లో ఆలోచనా శక్తిని దెబ్బతీసి హింసాత్మక ప్రవర్తనకు దారి తీస్తుందని నిపుణులు చెబుతున్నారు. క్షణికావేశం, మత్తు కలిస్తే ఎంతటి దారుణాలకు కారణమవుతుందో ఈ ఘటన మరోసారి స్పష్టం చేసింది. గంజాయి వినియోగాన్ని అరికట్టేందుకు మరింత కఠిన చర్యలు అవసరమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**పరారీలో ఉన్న కూలీల అరెస్టు**

హత్య అనంతరం నిందితులు అక్కడి నుంచి పారిపోయేందుకు ప్రయత్నించారు. అయితే పోలీసులు వేగంగా స్పందించి కాకినాడ సమీపంలో వారిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్పై రవీంద్రబాబు తెలిపారు. గంజాయి మత్తు కారణంగా ఓ రైతు ప్రాణాలు కోల్పోవడం కోనసీమ ప్రజలను తీవ్రంగా కలచివేసింది.

# నెల్లుట్ల ఫ్లైఓవర్ వద్ద ఘోర ప్రమాదం..

- **లారీ ఢీకొని ముగ్గురు దుర్మరణం**




**టీ మీడియా జూన్18,జనగామ:** జిల్లా లింగాల ఘణపురం మండలంలోని నెల్లుట్ల ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హనుమకొండ-హైదరాబాద్ జాతీయ రహదారిపై లారీ ఢీకొనడంతో ముగ్గురు దుర్మరణం చెందారు.ఎస్సై బండి శ్రావణ్కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. దేవరుప్పుల మండలానికి చెందిన జాట్ రోహిత్ (22) హైదరాబాద్ నుంచి బొలెరో వాహనంలో సామాన్లు తీసుకుని వస్తుండగా నెల్లుట్ల ఫ్లైఓవర్ సమీపంలో టైర్ పంక్చర్ అయింది. దీంతో గుండాల మండలం బండకొత్తపల్లి గ్రామానికి చెందిన తన డ్రైవర్ను జాకీ తీసుకుని రావాలని రోహిత్ చెప్పాడు. ఈ క్రమంలో దంతాలపల్లి మండలం బీరిశెట్టిగూడెం గ్రామానికి చెందిన దొనికెన్ని రాజేందర్ (27) తన లారీలో హనుమకొండ వైపు వెళ్తూ వీరిని గమనించి సాయం చేసేందుకు రోడ్డుపక్కన వాహనాన్ని ఆపాడు. ముగ్గురూ కలిసి బొలెరో వాహనం వద్ద ఉండగా, హనుమకొండ వైపు నుంచి అతివేగంగా వచ్చిన మరో లారీ వెనుక నుంచి బొలెరోను ఢీకొట్టింది.ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. లారీ డ్రైవర్కు గాయాలయ్యాయి. మాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జనగామకు తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# నకిలీ లాయర్లకు చెక్ పెట్టేందుకు ‘డిజిటల్ రిజిస్ట్రీ’ ఏర్పాటు

- **కేంద్రం, బీసీఐలకు సుప్రీం నోటీసులు**



**టీ మీడియా జూన్18,ఢిల్లీ బ్యూరో :** దేశంలో నకిలీ న్యాయవాదుల సమస్యకు అడ్డుకట్ట వేయడంతో పాటు న్యాయవాదుల వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు జాతీయ స్థాయిలో డిజిటల్ రిజిస్ట్రీ ఏర్పాటు చేయాలన్న విజ్ఞప్తిపై సుప్రీంకోర్టు స్పందించింది. ఆ అంశంపై కేంద్ర ప్రభుత్వం, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ), యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) తదితర సంస్థలు తమ అభిప్రాయాలను తెలియజేయాలని గురువారం నోటీసులు జారీ చేసింది. భారత బార్ అసోసియేషన్ (బీఏఐ) దాఖలు చేసిన పిటిషన్ను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం విచారించింది. పిటిషన్లో ప్రతిపాదించిన ఆలోచన వినూత్నంగా ఉందని, సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో దీనిని అమలు చేయడం సాధ్యమేనని ప్రాథమికంగా అభిప్రాయపడింది. తదుపరి విచారణను జూలై నెలకు వాయిదా వేసింది.

ప్రతి న్యాయవాదికి ప్రత్యేక గుర్తింపు

దేశవ్యాప్తంగా న్యాయవాదుల కోసం నేషనల్ డిజిటల్ రిజిస్ట్రీ ఫర్ లీగల్ ప్రొఫెషన్ ఆఫ్ ఇండియా (ఎన్డీఆర్ఎల్పీ) పేరుతో ఒక సమగ్ర డిజిటల్ వేదికను ఏర్పాటు చేయాలని పిటిషన్లో కోరారు. ఇందులో ప్రతి న్యాయవాదికి ప్రత్యేక జాతీయ అడ్వకేట్ గుర్తింపు సంఖ్య (యూనిక్ నేషనల్ అడ్వకేట్ ఐడెంటిఫయర్) ఇవ్వాలని సూచించారు. అలాగే న్యాయవాది నమోదు స్థితి, విద్యార్హతలు, క్రమశిక్షణా చర్యల వివరాలు, ప్రాక్టీస్కు అర్హత వంటి సమాచారం రియల్టైమ్లో అందుబాటులో ఉండేలా వ్యవస్థను రూపొందించాలని కోరారు. ప్రజలు, కోర్టులు లేదా సంబంధిత అధికారులు క్యూఆర్ కోడ్ ద్వారా న్యాయవాది వివరాలను వెంటనే ధ్రువీకరించుకునే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

విభిన్న రాష్ట్రాల్లో విభజనతో సమస్యలు

పిటిషన్లో పేర్కొన్న వివరాల ప్రకారం ప్రస్తుతం దేశంలో సుమారు 18 లక్షల మంది న్యాయవాదులు నమోదై ఉన్నారు. అయితే వీరి వివరాలను ఒకే చోట సమగ్రంగా ధ్రువీకరించుకునే జాతీయ స్థాయి డేటాబేస్ లేదు. ప్రస్తుతం 23 రాష్ట్ర బార్ కౌన్సిళు విడివిడిగా నమోదు ప్రక్రియలు నిర్వహిస్తున్నాయని, వీటి మధ్య ఏకరీతి ప్రమాణాలు లేకపోవడం వల్ల సమస్యలు ఎదురవుతున్నాయని పిటిషన్లో పేర్కొన్నారు. ఒక న్యాయవాది విద్యార్హతలు, నమోదు చెల్లుబాటు వంటి అంశాలను ప్రజలు తక్షణం తెలుసుకునే అవకాశం ప్రస్తుతం లేదని వివరించారు. ఆ పరిస్థితుల వల్ల నకిలీ సర్టిఫికెట్లతో లేదా తప్పుడు సమాచారంతో న్యాయవాదులుగా కొనసాగుతున్న వ్యక్తులను గుర్తించడం కష్టమవుతోందని బీఏఐ అభిప్రాయపడింది. అందుకే సాంకేతికత ఆధారిత శాశ్వత వ్యవస్థ అవసరమని పేర్కొంది.

సోషల్ మీడియాపై నియంత్రణ అవసరం

పిటిషన్లో మరో ముఖ్య అంశంగా సోషల్ మీడియా వినియోగంపై న్యాయవాదులకు ప్రత్యేక ప్రవర్తనా నియమావళి రూపొందించాలని కోరారు. అడ్వకేట్స్ యాక్ట్-1961లోని సెక్షన్ 49 కింద బీసీఐ దీనికి సంబంధించి మార్గదర్శకాలు రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవలి కాలంలో కొందరు న్యాయవాదులు సోషల్ మీడియా వేదికల్లో కోర్టు హాజరులు, కేసుల వివరాలు, వ్యక్తిగత ప్రచారం కోసం వీడియోలు, రీల్స్, ప్రచార కంటెంట్ను విస్తృతంగా పోస్టు చేస్తున్నారని పిటిషన్లో పేర్కొన్నారు.

'అసభ్య వ్యాఖ్యలు చూస్తున్నాం'

విచారణ సందర్భంగా సోషల్ మీడియా ప్రవర్తన అంశం ప్రస్తావనకు రావడంతో ప్రధాన న్యాయమూర్తి కీలక వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ వేదికల్లో కొందరు చేస్తున్న వ్యాఖ్యలు ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. 'మేము కొన్ని నమూనాలను చూశాం. చాలా అసభ్యకరమైన వ్యాఖ్యలు, ప్రకటనలు సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి. వాటికి న్యాయవృత్తితో ఎలాంటి సంబంధం లేదు' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. నిజమైన న్యాయవాదులు వృత్తి నైతిక విలువలను గౌరవిస్తారని, న్యాయవాదిగా మారిన మొదటి రోజు నుంచే వృత్తి ధర్మం గురించి నేర్చుకుంటారని పేర్కొంది. న్యాయవృత్తిని అపకీర్తి పరుస్తున్న వ్యక్తులు నిజంగా వృత్తిపరమైన ప్రమాణాలను పాటించే న్యాయవాదులేనా అన్న సందేహం కూడా వ్యక్తం చేసింది.

యువ న్యాయవాదులే భవిష్యత్తు

ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి యువ న్యాయవాదుల పాత్రను ప్రత్యేకంగా ప్రస్తావించారు. యువ న్యాయవాదులను బలోపేతం చేయడం అత్యంత అవసరమని అన్నారు. దేశంలోని కొన్ని హైకోర్టులు, జిల్లా కోర్టుల్లో యువ న్యాయవాదులు తమ స్వంత సంఘాలను ఏర్పాటు చేసుకుని విద్యా కార్యక్రమాలు, న్యాయ అంశాలపై చర్చలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇది మంచి పరిణామమని పేర్కొన్నారు. 'మన ఆశలన్నీ యువ న్యాయవాదులు, రాబోయే తరం న్యాయవృత్తి సభ్యులపైనే ఉన్నాయి' అని ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యానించారు.

యూజీసీ పాత్ర కూడా కీలకం

న్యాయ విద్యార్హతల ధ్రువీకరణ కోసం యూజీసీ ఆధ్వర్యంలో ప్రత్యేక డిజిటల్ పోర్టల్ ఏర్పాటు చేయాలని కూడా పిటిషన్లో కోరారు. బీసీఐ గుర్తింపు పొందిన అన్ని న్యాయ కళాశాలల డిగ్రీ వివరాలను ఈ పోర్టల్తో అనుసంధానం చేయాలని సూచించారు. దీంతో న్యాయవాదుల విద్యార్హతలను సులభంగా ధ్రువీకరించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో న్యాయ విశ్వవిద్యాలయాలను కూడా కేసులో పక్షాలుగా చేర్చాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

పర్యవేక్షణ కమిటీ ప్రతిపాదన

ఎన్డీఆర్ఎల్పీ అమలును పర్యవేక్షించేందుకు సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి నేతృత్వంలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని కూడా పిటిషన్లో కోరారు. ఈ కమిటీ ప్రతి మూడు నెలలకు ఒకసారి పురోగతి నివేదికను సుప్రీంకోర్టుకు సమర్పించాలని సూచించారు. అదేవిధంగా జాతీయ స్థాయి న్యాయ పరిపాలన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుగా ఆ డిజిటల్ రిజిస్ట్రీని అభివృద్ధి చేయడానికి న్యాయ శాఖ ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.


# నిషేధంపై టెలిగ్రామ్ పిటిషన్

- **తీర్పు రిజర్వ్ చేసిన దిల్లీ హైకోర్టు**




**టీ మీడియా జూన్18,ఢిల్లీ బ్యూరో :** నీట్-యూజీ 2026 రీ-ఎగ్జామినేషన్కు ముందు టెలిగ్రామ్ యాప్పై కేంద్ర ప్రభుత్వం విధించిన తాత్కాలిక నిషేధానికి సంబంధించిన కీలక కేసులో దిల్లీ హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. టెలిగ్రామ్ దాఖలు చేసిన పిటిషన్పై గురువారం సుదీర్ఘంగా వాదనలు విన్న జస్టిస్ తేజస్ కారియా నేతృత్వంలోని వెకేషన్ బెంచ్, ఇరు పక్షాల వాదనలను పరిశీలించిన అనంతరం తీర్పును తర్వాత వెల్లడిస్తామని తెలిపింది.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం టెలిగ్రామ్పై తీవ్ర ఆరోపణలు చేసింది. ప్రస్తుతం టెలిగ్రామ్ “కొత్త డార్క్వెబ్”గా మారిందని, నేరస్థులు, ఉగ్రవాద సంస్థలు, సైబర్ మోసగాళ్లు ఈ వేదికను విస్తృతంగా వినియోగిస్తున్నారని కోర్టుకు తెలిపింది. ముఖ్యంగా నీట్ పరీక్ష పేపర్ లీక్ వ్యవహారంలో టెలిగ్రామ్ పాత్రపై ఆందోళన వ్యక్తం చేసింది. కేంద్రం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ, టెలిగ్రామ్లో ఉన్న ప్రత్యేక సాంకేతిక వ్యవస్థ నేరాలకు అనుకూలంగా మారిందన్నారు.ఒక టెలిగ్రామ్ ఖాతా ద్వారా ఏకంగా 40 బాట్లను సృష్టించే అవకాశం ఉందని, ఆ బాట్లు మరిన్ని బాట్లను తయారు చేసి పెద్ద ఎత్తున సమాచారాన్ని వ్యాప్తి చేయగలవని వివరించారు. ఇతర సోషల్ మీడియా వేదికలతో పోలిస్తే టెలిగ్రామ్ నిర్మాణం భిన్నంగా ఉండటంతో నేరస్థులను గుర్తించడం దర్యాప్తు సంస్థలకు కష్టమవుతోందని పేర్కొన్నారు. టెలిగ్రామ్ క్లౌడ్ ఆధారిత వ్యవస్థపై పనిచేస్తుందని, ఒక అకౌంట్ను బ్లాక్ చేసినా మరో పేరుతో కొత్త ఖాతాలు సృష్టించడం సులభమని కేంద్రం తెలిపింది. ఈ కారణంగానే పరీక్షా పత్రాల లీక్లు, ఉగ్రవాద భావజాల ప్రచారం, తప్పుడు సమాచారం వ్యాప్తి వంటి కార్యకలాపాలకు ఇది ప్రధాన వేదికగా మారిందని ఆరోపించింది.అంతేకాకుండా చిన్నారుల లైంగిక దోపిడీకి సంబంధించిన కంటెంట్, డ్రగ్స్ స్మగ్లింగ్ నెట్వర్క్లు, మనీలాండరింగ్ కార్యకలాపాలు, మ్యూల్ బ్యాంక్ ఖాతాల కొనుగోలు-అమ్మకాలు కూడా టెలిగ్రామ్ ద్వారా జరుగుతున్నాయని కేంద్రం అఫిడవిట్లో పేర్కొంది. మాల్వేర్ సేవలు, గూగుల్ ప్లే ప్రొటెక్ట్ను దాటివేసే టూల్స్, ఆర్థిక యాప్ల ముసుగులో హానికర సాఫ్ట్వేర్ పంపిణీ కూడా జరుగుతోందని వివరించింది. సినిమాలు, ఇతర కాపీరైట్ కంటెంట్ను అక్రమంగా పంపిణీ చేయడానికి టెలిగ్రామ్ను ఉపయోగిస్తున్నారని, దీని వల్ల కంటెంట్ సృష్టికర్తలకు భారీ నష్టం కలుగుతోందని కేంద్రం ఆందోళన వ్యక్తం చేసింది. నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్కు టెలిగ్రామ్కు సంబంధించిన ఫిర్యాదులు గణనీయంగా పెరిగాయని కూడా పేర్కొంది. అయితే ఈ సందర్భంగా దిల్లీ హైకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని కొన్ని కీలక ప్రశ్నలు అడిగింది.కేవలం కొందరు విద్యార్థులు పరీక్ష రాస్తున్నారనే కారణంతో 15 కోట్ల మంది టెలిగ్రామ్ వినియోగదారుల హక్కులను ఎలా పరిమితం చేయగలరు?” అని బెంచ్ ప్రశ్నించింది. ఒక వర్గం హక్కులను కాపాడేందుకు మరో వర్గం హక్కులను పూర్తిగా నిరోధించవచ్చా అనే అంశాన్ని కోర్టు లేవనెత్తింది. పేపర్ లీక్ జరిగిన తర్వాత అది వైరల్ అయితే వెంటనే దానిని ఎలా నియంత్రించగలమని, అప్పటికే నష్టం జరిగిపోదా అని కోర్టు టెలిగ్రామ్ను ప్రశ్నించింది. రియల్ టైమ్లో పర్యవేక్షణకు సంస్థ వద్ద ఎలాంటి వ్యవస్థ ఉందని కూడా అడిగింది.దీనికి టెలిగ్రామ్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది ధ్రువ్ మెహతా స్పందిస్తూ, సంస్థ ఇప్పటికే భారత చట్టాలు, నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తోందన్నారు. తమపై వచ్చిన ఫిర్యాదుల విషయంలో అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సుప్రీంకోర్టు ఇచ్చిన అనురాధ భాసిన్ తీర్పును ప్రస్తావిస్తూ, ఇలాంటి ఆంక్షలు విధించేటప్పుడు అనుపాతికత సూత్రాన్ని పాటించాలని వాదించారు. టెలిగ్రామ్ తన పిటిషన్లో కేంద్రం ఐటీ చట్టంలోని సెక్షన్ 69ఏ కింద జారీ చేసిన ఆదేశాలను సవాలు చేసింది. అత్యవసర పరిస్థితులకు సంబంధించిన నిబంధనలను సరైన విధంగా అనుసరించలేదని ఆరోపించింది. సంబంధిత అధికారులు టెలిగ్రామ్ ఛానళ్లను బ్లాక్ చేయాలని ఎలాంటి సిఫారసు చేయలేదని, అయినప్పటికీ కేంద్రం నేరుగా ఆంక్షలు విధించిందని పేర్కొంది.కేంద్ర ప్రభుత్వం మాత్రం తన నిర్ణయాన్ని సమర్థించుకుంది. జూన్ 21న జరగనున్న నీట్ రీ-ఎగ్జామ్ పారదర్శకంగా నిర్వహించేందుకు ఈ చర్య అవసరమని తెలిపింది. ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ జూన్ 22 వరకు టెలిగ్రామ్పై తాత్కాలిక ఆంక్షలు విధించిందని, మరో ఆదేశంలో జూన్ 30 వరకు మెసేజ్ ఎడిట్ ఫీచర్ను నిలిపివేయాలని సూచించిందని వెల్లడించింది. కాగా, టెలిగ్రామ్కు దేశంలో సుమారు 15 కోట్ల మంది వినియోగదారులు ఉన్నారని సంస్థ తెలిపింది. ఈ ఆంక్షల వల్ల సాధారణ వినియోగదారులు, వ్యాపార సంస్థలు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటారని వాదించింది. ఇరు పక్షాల వాదనలు పూర్తవడంతో కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. రాతపూర్వక వాదనలను అదే రోజు సాయంత్రం వరకు సమర్పించాలని న్యాయవాదులను ఆదేశించింది.

# రుణం మంజూరులో జాప్యం



పూర్తవుతుందని, వడ్డీ భారం దాదాపు రూ.80 కోట్ల వరకు భరించాల్సి వస్తుందని తెలంగాణ ప్రభుత్వం లెక్కలు వేసింది. ఒప్పందం కుదిరి ఇరవై రోజులు దాటినా ఐఆర్ఎఫ్సీ నుంచి రుణం మంజూరు కాకపోవడంతో తెలంగాణ ప్రభుత్వంపై వడ్డీ భారం రోజురోజుకు పెరుగుతోంది. వడ్డీ ఇప్పటికే రూ.130 కోట్లు దాటింది.

**కేంద్రమంత్రిని కలిసినా ఫలితం లేదు**

రుణం మంజూరు విషయంలో ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ విధించిన అన్ని షరతులకు తెలంగాణ ప్రభుత్వం అంగీకారం తెలిపింది. గ్యారంటీ కూడా ఇచ్చింది. నేరుగా ఆర్బీఐ నుంచే రుణం తాలూకు కిస్తీ జమ చేసుకునేలా షరతు విధించగా దానికీ అంగీకరించింది. ఆ తరువాతే త్రైపాక్షిక ఒప్పందం కుదిరింది. గత నెలాఖరులోగా రుణం మంజూరు అవుతుందని ఆశించింది. అలా జరగకపోవడంతో ఈ నెల రెండో వారంలో దిల్లీకి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి మనోహర్లాల్ ఖట్టర్తో భేటీ అయ్యారు. హైదరాబాద్? మెట్రో రెండో దశకు అనుమతులతో పాటు ఐఆర్ఎఫ్సీతో కుదిరిన ఒప్పందం ప్రకారం రుణం విడుదలకు సహకరించాలని మనోహర్లాల్ ఖట్టర్?ని కోరారు. అయినా కూడా విడుదల కాలేదు.

**ఆలస్యానికి కారణాలు చెప్పడం లేదు**

వచ్చిన ఆదాయాన్ని మొదట మెట్రో నిర్వహణ, ఆ తరువాత రుణ చెల్లింపులు చేసేలానే ఐఆర్ఎఫ్సీతో ఒప్పందం కుదిరిందని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. మెట్రోకు నెలవారీగా టికెట్ల ద్వారా వచ్చే రాబడి, ప్రకటనలు, అద్దెల ద్వారా వచ్చే ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకుని, రుణ వాయిదాలు చెల్లించగలరనే ధీమాతోనే 6 నెలల చర్చల అనంతరం ఐఆర్ఎఫ్సీ రుణం మంజూరు చేసిందని తెలిపాయి



## ఇల్లు లేని నిరుపేదల గుర్తింపునకు సర్వే ఎం పి డి ఓ

**టీ మీడియా, జూన్ 18 పెబ్బేరు:** పెబ్బేరు మండలంలోని గుమ్మడం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గ్రామంలో గుడిసెలు రేకుల ఇండ్ల లో వుంటున్న వారిని సర్వే చేశారు గుడిసెల్లో ఉన్న వారిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసేందుకు రాష్ట్రప్రభుత్వం సర్వే చేపట్టారు అందులో బాగంగా పెబ్బేరు ఎం పి డి వో వెంకటేష్ పంచాయతీ కార్యదర్శి నాగరాజు జల్లి సుధాకర్ మల్లికార్జున్ ఆంజనేయులు గ్రామ ప్రజలు పాల్గోన్నారు.



## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

**టీ మీడియా, జూన్ 18 ,పెబ్బేరు:** పెబ్బేరు మండలంలోని రాంపురం గ్రామంలో ప్రజా ప్రభుత్వంలో నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడు జక్కుల తిరుపతయ్య నూతన గృహప్రవేశ కార్యక్రమంలోవారి ఆహ్వానం మేరకు పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతయ్య దంపతులను శాలువాతో సత్కరించించి అభినందనలు తెలిపారు అనంతరం లబ్ధిదారులు ఇల్లు మంజూరు చేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి కాంగ్రెస్ నాయకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్ మండల సీనియర్ నాయకులు సత్యా నారాయణరెడ్డి మురళి రెడ్డి శేఖర్ రెడ్డి కాశన్న శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్

**టీ మీడియా జూన్18, టేక్మాల్ :** టేక్మాల్ మండల కేంద్రంలో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. స్థానిక బీఆర్ఎస్ భారత్ రాష్ట్ర సమితి నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు.శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకే ఈ ముందస్తు అరెస్టులు ముందస్తు గృహ నిర్బంధాలు లేదా పోలీస్ స్టేషన్కు తరలింపు చేపట్టినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ కార్యక్రమాలకు లేదా స్థానిక నిరసనలకు సంబంధించిన పిలుపుల నేపథ్యంలో పోలీసులు అప్రమత్తమై ఈ చర్యలు తీసుకున్నట్లు సమాచారం.బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్తో స్థానిక పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులలో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రభుత్వం పోలీసులను వాడుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని బీఆర్ఎస్ శ్రేణులు ఆరోపిస్తున్నాయి. ప్రస్తుతం టేక్మాల్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఇంజినీరింగ్‌లో.. కొత్తగా 15 వేల సీట్లు

- **అనుమతులిస్తే రెండో విడత కౌన్సెలింగ్‌లో చేరే అవకాశం**

**టీ మీడియా జూన్18, హైదరాబాద్ బ్యూరో** : రాష్ట్రంలో ఈ ఏడాది కూడా బీటెక్? సీట్ల సంఖ్య కొంత పెరిగే అవకాశం కనిపిస్తోంది. దీనిపై సీఎం రేవంత్?రెడ్డి తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. గత ఏడాది కన్వీనర్?, యాజమాన్య కోటా సీట్లు కలిపి 1,25,345 ఉన్నాయి. ఈసారి కొత్త కోర్సులు, ఇప్పటికే ఉన్న కోర్సుల్లో అదనపు సీట్ల కోసం పలు కళాశాలలు అఖిల భారత సాంకేతిక విద్యామండలికి దరఖాస్తు చేశాయి. ఆ ప్రకారం 15 వేల సీట్లను ఏఐసీటీఈ మంజూరు చేసింది. వాటికి రాష్ట్ర ప్రభుత్వం నిరభ్యంతర ధ్రువపత్రం (ఎన్?వోసీ) ఇవ్వాల్సి ఉంది. ఆయా సీట్లకు అనుమతి ఇవ్వాలంటూ ఇప్పటికే సంబంధిత కళాశాలల యాజమాన్యాలు ప్రజాప్రతినిధులను కలిసి విన్నవించినట్లు సమాచారం. 'ఒకవైపు ప్రైవేట్?, డీమ్డ్? వర్సిటీలు పెద్ద మొత్తంలో సీట్లు భర్తీ చేసుకుంటున్నాయి. మాకు మాత్రం సీట్లు పెంచడం లేదు. ఫీజులు కూడా పెంచకపోగా తగ్గిస్తున్నారు. ఇక బకాయిలూ ఇవ్వడం లేదు. మొత్తానికి మా కాళ్లు, చేతులు కట్టేస్తున్నట్లవుతోంది' అని వారు ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

**ఆ బ్రాంచీలకు డిమాండ్ పెరిగే అవకాశం**

సర్కారు మాత్రం ఇప్పటికే కంప్యూటర్? సైన్స్?, ఐటీ సంబంధిత బ్రాంచీల్లో 70 శాతం సీట్లున్నాయని, ఈసారి కోర్? బ్రాంచీలకు కొంత డిమాండ్? పెరిగే అవకాశం ఉన్నందున మళ్లీ సీఎస్?ఈ సంబంధిత సీట్లు పెంచడం అవసరమా అన్న కోణంలో ఆలోచిస్తోంది. కాగా సాంకేతిక విద్యాశాఖ ఆయా వర్సిటీల నుంచి ఏ కళాశాల ఎన్ని అదనపు సీట్లు అడుగుతోంది? ఆ కళాశాలలో ప్రవేశాల తీరు, నాణ్యమైన విద్య అందించే పరిస్థితి తదితర అంశాలపై సమాచారం అడిగింది. దానిపై సమాచారం అందిన వెంటనే సమగ్ర నివేదికను ముఖ్యమంత్రికి



సమర్పించనున్నారు.

**తనిఖీ తర్వాతే**

ఇప్పటి వరకు జేఎన్?టీయూహెచ్?, ఉస్మానియా యూనివర్సిటీ ఇంజినీరింగ్? కళాశాలలను తనిఖీ చేసినా, అవి గత సంవత్సరం బ్రాంచీలు, సీట్ల ఆధారంగానే పూర్తి చేశాయి. ఇప్పుడు కొత్త కోర్సులు, అదనపు సీట్లు వస్తే మళ్లీ తనిఖీ చేయాల్సి ఉంటుంది. ఆ సీట్లకు అనుగుణంగా అధ్యాపకులు, ల్యాబ్?లు, ఇతర నిబంధనలు పాటిస్తేనే కొత్త సీట్లకు అనుమతి దక్కుతుంది. ఒకవేళ అదనపు సీట్లు వచ్చినా రెండో విడత కౌన్సెలింగ్?లో మాత్రమే అవి చేరే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. జూన్? 19వ తేదీ నుంచి మొదటి విడత కౌన్సెలింగ్? ప్రక్రియ మొదలవుతుంది. 25 నుంచి వెబ్? ఆప్షన్లు ఇచ్చుకోవచ్చు. కాగా గత సంవత్సరంలో కూడా రెండో విడత కౌన్సెలింగ్?లో 7,650 సీట్లకు సర్కారు అనుమతి ఇచ్చింది.

**గతేడాదిలో మొత్తం 76,795 సీట్లు భర్తీ**

గతేడాదిలో పాలమూరు, శాతవాహన విశ్వవిద్యాలయాల పరిధిలో రెండు ప్రభుత్వ కళాశాలలు పెరిగాయి. 5 ప్రైవేట్? కళాశాలలు తగ్గాయి. వాటిలో రెండు కాలేజీలు డీమ్డ్? వర్సిటీలుగా మారగా, ఒకటి ప్రైవేట్? వర్సిటీలో కలిసింది. మరో రెండు అసలు దరఖాస్తే చేసుకోలేదు. ప్రభుత్వ, ప్రైవేటు ఇంజినీరింగ్? కళాశాలల్లో మొత్తం 76,795 బీటెక్? సీట్లను భర్తీ చేశారు. అప్పుడు ఎకనామికల్లీ వీకర్? సెక్షన్? కోటా కింద 6,500 సీట్లు కలుస్తాయని అంచనా వేశారు.

**ఆ 12 కళాశాలలకు పాత ఫీజే**

రాష్ట్రంలో 11 ప్రైవేట్? ఇంజినీరింగ్? కళాశాలలు, ఒక లా కళాశాల ఫీజులను తిరిగి పెంచేది లేదని టీఏఎఫ్?ఆర్?సీ తేల్చి చెప్పింది. 2025-28 బ్లాక్? పీరియడ్?కు సంబంధించిన ఫీజులను తొలుత పెంచారని, ఆ తర్వాత తగ్గించారని, దానివల్ల తమకు అన్యాయం జరిగిందని అనురాగ్?, గురునానక్?, మహావీర్? గ్రూపు, స్టాన్లీ, మెథడిస్ట్?, నల్ల మల్లారెడ్డి తదితర 12 కళాశాలలు హైకోర్టులో పిటిషన్? దాఖలు చేయడం మరోసారి కళాశాలల ప్రతినిధులను పిలిచి ఫీజులపై విచారణ జరపాలని న్యాయస్థానం ఆదేశించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ కళాశాలల ప్రతినిధులను ఈనెల 15,16 తేదీల్లో కమిటీ పిలిచి విచారణ జరిపింది. బుధవారం ఆయా కళాశాలలకు టీఏఎఫ్?ఆర్?సీ లేఖలు రాసింది. ఫీజులను నిర్ణయించడానికి అవసరమైన ఆదాయ, వ్యయాలకు సంబంధించి అన్ని పత్రాలను గతంలోనే క్షుణ్ణంగా సమీక్షించామని, తాజాగా మరోసారి పరిశీలించిన తర్వాత పాత ఫీజులు యథాతథంగా ఉంటాయని కమిటీ నిర్ణయించిందని లేఖలో పేర్కొంది. జూన్? 19 నుంచి ఇంజినీరింగ్? కౌన్సెలింగ్? ప్రారంభమవుతున్న నేపథ్యంలో కళాశాలలకు ఫీజులపై కమిటీ స్పష్టతనిచ్చింది.

**విడతల కౌన్సెలింగ్ వివరాలిలా**

తొలి విడత కౌన్సెలింగ్? : జూన్? 19 నుంచి 28 వరకు,రెండో విడత కౌన్సెలింగ్? : జులై 17 నుంచి 28 వరకు,చివరి విడత కౌన్సెలింగ్? : జులై 31 నుంచి ఆగస్టు 7వ తేదీ వరకు. చివరి విడత, తర్వాత డ్రాపౌట్? / సీట్ల రద్దు ఉండదు.



# ఏడాదిలో రూ.660 కోట్ల విరాళాలు

- **స్థిర డిపాజిట్ల పై రూ.256 కోట్ల వడ్డీ ఆదాయం**

**టీ మీడియా జూన్18,శిర్డీ** : దేశ విదేశాల్లోని లక్షలాది మంది సాయి భక్తుల అచంచల విశ్వాసం కారణంగా శిర్డీ సాయిబాబా సంస్థాన్ ఆర్థిక పరిస్థితి గణనీయంగా బలపడింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో సాయిబాబా సంస్థాన్ నగదు, డిజిటల్, వస్తు రూపంలో మొత్తం సుమారు రూ.660 కోట్ల విరాళాలను స్వీకరించింది. అదనంగా సంస్థాన్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు రూ.3,618 కోట్లకు చేరుకోగా, కేవలం వడ్డీ ద్వారానే రూ.256 కోట్ల ఆదాయం సమకూరింది. గత ఏడాది కాలంలో సాయిబాబా ఆశీస్సులు పొందేందుకు 3 కోట్లకు పైగా భక్తులు శిర్డీని సందర్శించారు.భక్తుల విరాళాలు, పెరుగుతున్న డిజిటల్ చెల్లింపులు, సమర్థవంతమైన ఆర్థిక నిర్వహణ కారణంగా శిర్డీ సాయిబాబా సంస్థాన్ ఆర్థిక పునాది మరింత దృఢంగా మారుతోందని ఈ గణాంకాలు సూచిస్తున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో సంస్థాన్ మొత్తం రూ.638 కోట్ల ఆర్థిక విరాళాలను పొందింది. అంతేకాకుండా సుమారు రూ.28 కోట్ల విలువైన వస్తు రూప కానుకలను అందుకుంది. సాయిబాబా సంస్థాన్ నిర్వహించే ఆస్పత్రుల కోసం భక్తులు సుమారు రూ.15కోట్లు- రూ.20 కోట్ల విలువైన అత్యాధునిక వైద్య పరికరాలను కూడా విరాళంగా ఇచ్చారు.

విరాళంగా విదేశీ కరెన్సీ

హుండీ, కౌంటర్ల ద్వారా రూ.195.24 కోట్ల ఆదాయం శిర్డీ సాయిబాబా సంస్థాన్‌కు చేకూరింది. యూపీఐ, డెబిట్/క్రెడిట్ కార్డులు, చెక్కులు, డీడీల ద్వారా రూ.122.38 కోట్ల విరాళాలు అందాయి. సాయి బాబా విదేశీ భక్తులు రూ.4.89 కోట్ల విలువైన ఫారిన్ కరెన్సీని విరాళంగా ఇచ్చారు. దర్శనం, హారతి ప్రవేశ రుసుముల ద్వారా రూ.39.55 కోట్ల ఆదాయం సమకూరింది. డిజిటల్ లావాదేవీల పట్ల ఆసక్తి పెరుగుతుండటంతో ఆన్‌లైన్ విరాళాలలో స్థిరమైన పెరుగుదల కనిపిస్తోంది.

ఆర్థిక అండగా ఎఫ్‌డీ వడ్డీ ఇన్‌కమ్

సాయిబాబా సంస్థాన్ ఆర్థిక బలానికి ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వచ్చే వడ్డీ కీలక పాత్ర పోషిస్తోంది. 2025 ఏప్రిల్ నుంచి 2026 మార్చి వరకు ఈ సంస్థ ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వచ్చే వడ్డీ ద్వారానే రూ.256.69 కోట్ల ఆదాయాన్ని పొందింది. వివిధ జాతీయీకరించిన బ్యాంకుల్లో సంస్థాన్‌కు రూ.3,618.56 కోట్ల విలువైన ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఉన్నాయి. వార్షిక ఖర్చులు పోనూ మిగిలిన నిధులను తిరిగి ఫిక్స్‌డ్ డిపాజిట్లలో పెట్టుబడి పెట్టడం వల్ల ఈ నిధి నిరంతరం పెరుగుతూ వస్తోంది. అలాగే భక్తులు సమర్పించిన విలువైన బంగారం, వెండి నిల్వల్లో కూడా ఈ ఏడాది గణనీయమైన పెరుగుదల నమోదైంది. 2026 జూన్ 15 నాటికి సంస్థాన్ వద్ద సుమారు రూ.151.87 కోట్ల విలువైన 549.44 కిలోల బంగారం, సుమారు రూ.25.33 కోట్ల విలువైన 7,030.47 కిలోల వెండి నిల్వలు ఉన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భక్తులు సాయి పాదాల చెంత 16 కిలోల బంగారం, 197 కిలోల వెండిని సమర్పించారు.

ఈ విరాళాలు దేనికి ఖర్చు చేస్తారంటే?

సాయి భక్తుల నుంచి స్వీకరించిన విరాళాలను సంస్థాన్ వివిధ సామాజిక ప్రయోజనకరమైన, ప్రజా సంక్షేమ కార్యక్రమాల కోసం వినియోగిస్తోంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో మౌలిక సదుపాయాలు, ఆస్పత్రులు, ఆరోగ్య సంరక్షణ సేవలు, ఆసియాలోనే అతిపెద్ద ఉచిత ప్రసాదాలయం నిర్వహణ, విద్యుత్ ఖర్చులు, సిబ్బంది, కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు, యాత్రికుల వసతి సౌకర్యాలు, విద్య, ఇతర ప్రజా ప్రయోజన పథకాల కోసం సంస్థ మొత్తం రూ.552.33 కోట్లు ఖర్చు చేసింది.

శిర్డీ సాయినాథుడు బోధించిన అన్నదానం, సేవాభావం, మానవతా దృక్పథం వంటి విలువలను సంస్థాన్ సమర్థవంతంగా పాటిస్తోందని సాయిబాబా సంస్థాన్ ముఖ్య కార్యనిర్వహణాధికారి (సీఈఓ) గోరక్ష గడిల్కర్ తెలిపారు. భక్తుల నుంచి స్వీకరించిన విరాళాలను రోగుల సంరక్షణ, విద్య, యాత్రికుల వసతి, వివిధ మౌలిక సదుపాయాల కల్పన కోసం వినియోగించడం వల్ల శిర్డీ ఆధ్యాత్మిక, సామాజిక ప్రాముఖ్యం మరింత పెరుగుతోందన్నారు. కోట్ల మంది సాయి భక్తుల విశ్వాసంపై ఆధారపడి నడుస్తున్న ఈ సంస్థాన్ వార్షిక ఆర్థిక లావాదేవీలు రూ.850 కోట్లకు పైగా చేరాయని వెల్లడించారు. పెరుగుతున్న విరాళాలు, విస్తృతమైన సామాజిక సేవా కార్యక్రమాలతో సాయిబాబా సంస్థాన్ దేశంలోనే అత్యంత సమర్థవంతమైన, ప్రభావవంతమైన మతపరమైన సంస్థల్లో ఒకటిగా ఎదుగుతోందని సంతోషం వ్యక్తం చేశారు.

# 1.28 లక్షల మంది పింఛన్లు కట్.

**-తక్షణమే ఆదేశాలు**

**టీ మీడియా జూన్18, హైదరాబాద్ బ్యూరో** :తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా 1.28 లక్షల మంది పింఛన్లను రద్దు చేసింది. అధికారుల పరిశీలనలో అనర్హులుగా తేలడంతో క్యాన్సిల్ చేసింది. అనర్హులను గుర్తించేందుకు అధికారులు వెరిఫికేషన్ ప్రక్రియ చేపడుతున్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలన చేపడుతున్నారు. లబ్ధి పొందుతున్నవారికి నిజంగా అర్హత ఉందా..? లేదా? అనే విషయాలను తెలుసుకుంటున్నారు. ఈ వెరిఫికేషన్ ప్రక్రియలో చాలామందికి అర్హత లేకపోయినా అడ్డదారిలో పింఛన్లు పొందుతున్నట్లు తేలింది. దీంతో వీరికి



పింఛన్లను కట్ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వెరిఫికేషన్ ప్రక్రియ ఎప్పుడూ కొనసాగుతూనే ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

త్వరలోనే కొత్త పింఛన్ల మంజూరు

మరణించినవారి పేర్లతో పాటు ప్రస్తుతం గ్రామాల్లో అందుబాటులో లేనివారు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినవారు, ఐదు ఎకరాలకుపైగా పొలం ఉన్నవారు, పన్ను చెల్లింపుదారులు, ప్రభుత్వ ఉద్యోగుల తల్లిదండ్రులు ఉన్నారు. మొత్తం 1.28 లక్షల పింఛన్లను తొలగించగా.. ఇందులో 1.02 లక్షల మంది గ్రామాల్లో ఉంటున్నారు. ఇక మిగిలిన 26 వేల పింఛన్లు మున్సిపాల్టీల పరిధిలో ఉన్నాయి. గ్రామాల్లో ఎక్కువమంది అర్హత లేకపోయినా పింఛన్లను పొందుతున్నట్లు అధికారుల విచారణలో తేలింది. కేవలం అనర్హులను మాత్రమే తొలగించామని, అర్హులకు ఎప్పటిలాగే నిధులు అందుతాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. అలాగే కొత్త పింఛన్ల కోసం చాలామంది ఎదురుచూస్తున్నారు. ఇలాంటివారికి ప్రభుత్వం సూపర్ న్యూస్ తెలిపింది. త్వరలోనే కొత్త పింఛన్లను మంజూరు చేయనున్నట్లు స్పష్టం చేసింది.


సమగ్ర వెరిఫికేషన్ ప్రక్రియ

పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్నవారి వివరాలను పరిశీలించారు. వారిలో మొత్తం 48 వేల మందిని ఎంపిక చపేశారు. వీరికి త్వరలోనే పింఛన్లను అందించనున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటికే అర్హులైన జాబితాను సిద్ధం చేయగా.. ఇందులో వికలాంగులు, వితంతవులు ఎక్కువగా ఉన్నారు. ఆర్థికశాఖ నుంచి అనుమతి రావాల్సిన అవసరం ఉందని, ఆమోదం లభించాక నిధులను విడుదల చేస్తామని తెలిపారు. అయితే అనర్హులను తొలగించడం వల్ల రాష్ట్ర ఖజానాపై భారం తగ్గుతుంది. దీంతో పాటు కొత్తగా అర్హులైనవారికి అందించడానికి నిధుల కొరత ఉండదు. రాష్ట్రవ్యాప్తంగా రాజకీయ పలుకుబడి, అధికారులకు లంచాలు ఇచ్చి చాలామందికి అర్హత లేకపోయినా పింఛన్లను పొందుతున్నారు. దీని వల్ల నిజమైన అర్హులకు నష్టం జరుగుతుంది. దీంతో అధికారులు సమగ్ర వెరిఫికేషన్ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ప్రతీ పింఛన్‌దారుడి అర్హతలను పరిశీలిస్తున్నారు. నిజంగా అర్హత ఉందా.. లేదా దొంగదారిలో పొందుతున్నారా అనే విషయాలు తెలుసుకుంటున్నారు. అనర్హులు అని తేలితే వెంటనే లబ్ధిదారుల జాబితా నుంచి తొలగిస్తున్నారు. కాగా వచ్చే నెల నుంచి నేరుగా బ్యాంక్ అకౌంట్లలో పింఛన్ జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# మోదీ విదేశాంగ విధానానికి గట్టి ఎదురుదెబ్బ

- **ఇరాన్ - అమెరికా డీల్‌పై కాంగ్రెస్ ఫైర్?**

**టీ మీడియా జూన్18,ఢిల్లీ బ్యూరో** : అమెరికా, ఇరాన్ ఒప్పందంపై సంతకాలు జరిగిన వేళ ప్రధాని మోదీ లక్ష్యంగా కాంగ్రెస్ తీవ్ర విమర్శలు చేసింది. ఇది మోదీ విదేశాంగ విధానానికి గట్టి ఎదురుదెబ్బ అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ విమర్శించారు. ఈ ఒప్పందంతో అంతర్జాతీయస్థాయిలో పాకిస్థాన్ ప్రాబల్యం పెరిగిందన్నారు. అమెరికా, ఇరాన్ మధ్య కుదిరిన



ఒప్పందాన్ని అధికారికంగా "ఇస్లామాబాద్ అవగాహన ఒప్పందం గా పిలవడం పాక్ సాధించిన నూతన ప్రాంతీయ, అంతర్జాతీయ పలుకుబడికి నిదర్శమని చురకలు వేశారు.ఈ అవగాహన ఒప్పందం వల్ల ఇరాన్‌కు చాలా ముఖ్యమైన, ఊహించని ప్రయోజనాలు చేకూరాయని, దీని ద్వారా ఆ దేశం తన ప్రతిఘటనను, దృఢత్వాన్ని ప్రదర్శించిందని రమేశ్? అన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 28న ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌తో యుద్ధాన్ని ప్రారంభించిన అమెరికాకు ఈ ఒప్పందం ఒక తీవ్రమైన దెబ్బ అని రమేశ్? వాదించారు. అమెరికా పెట్టుకున్న లక్ష్యాలు నెరవేరలేదని కూడా ఆయన పేర్కొన్నారు. "సైనిక శక్తి పరిమితులు మరోసారి బట్టబయలయ్యాయి. ట్రంప్‌ను మోదీ బుజ్జగించడం కొనసాగించడం సిగ్గుచేటు, వాస్తవానికి దేశద్రోహం. నిన్న రాత్రి జరిగిన ట్రంప్-మోదీ ద్వైపాక్షిక సమావేశంపై విదేశాంగ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన నివేదికే దీనికి తాజా సాక్ష్యం" అని కాంగ్రెస్ నాయకుడు పేర్కొన్నారు.మరోవైపు ఇరాన్ ప్రతిదాడుల పూర్తి భారాన్ని మోసిన గల్ఫ్ సహకార మండలి (జీసీసీ) దేశాలు ఈ ఒప్పందాన్ని జాగ్రత్తగా స్వాగతించాయి. కానీ అవి నిస్సందేహంగా ఇతర దేశాలతో తమ సంబంధాలను పునరాలోచిస్తాయని రమేశ్? అన్నారు. లెబనాన్, గాజా, ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌తో సహా ఈ ప్రాంతంలో నెతన్యాహు చర్యలకు మోదీ మాత్రమే తన మద్దతులో స్థిరంగా ఉన్నారు. ఇజ్రాయెల్ పట్ల మోదీకి ఉన్న ఈ గుడ్డి భక్తి మన దేశానికి భారీ మూల్యం చెల్లించేలా చేస్తోందని ఆయన చెప్పారు.ఇరాన్- అమెరికా ఒప్పందంపై మధ్యవర్తిగా వ్యవహరించిన పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ ఎక్స్ వేదికగా స్పందించారు. చారిత్రాత్మక ఒప్పందంపై అమెరికా-ఇరాన్ అధ్యక్షులు వర్చువల్?గా సంతకాలు చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఒప్పందంపై ఇరు దేశాధినేతలు సంతకాలు చేయడం అనేది ఈ వివాదానికి దౌత్యపరమైన పరిష్కారం పట్ల వారికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో జరిగిన 'ఇస్లామాబాద్ ఎంఓయూ' తక్షణం అమల్లోకి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ ఒప్పందంలో భాగంగా ఇరాన్ హర్మూజ్ జలసంధిని వెంటనే తెరుస్తుందని, అలాగే, నౌకల దిగ్బంధనాన్ని అమెరికా ఎత్తివేస్తుందని షరీఫ్ వెల్లడించారు.

# పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించడం సాధ్యం కాదు

- **ఇంధన ధరలపై కేంద్ర మంత్రి వివరణ-**

**టీ మీడియా జూన్18,ఢిల్లీ బ్యూరో** : పెట్రోల్, డీజిల్ ధరలపై కేంద్రమంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా-ఇరాన్ ఒప్పందంతో ముడిచమురు ధరలు తగ్గిన వెంటనే ఇంధన ధరలను తగ్గించలేమని పేర్కొన్నారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గినంత మాత్రాన ఇదివరకు పెంచిన ధరలను వెంటనే తగ్గించలేమని పెట్రోలియం, సహజ వాయువు శాఖ సహాయ మంత్రి



సురేశ్ గోపీ తెలిపారు. హర్మూజ్ జలసంధి తెరుచుకున్నప్పటికీ ప్రస్తుతం అక్కడ నౌకల రాకపోకల రద్దీ ఎక్కువగా ఉంటుందన్నారు. తక్కువధరకు లభించే ముడిచమురు భారత్‌కు వచ్చేందుకు ఇంకా సమయం పడుతుందని తెలిపారు. పలు అంశాల వల్ల ఇంధన ధరలను వెంటనే తగ్గించలేమని సురేశ్ గోపి తేల్చిచెప్పారు.ఇటీవల ఇంధన ధరల్లో నమోదైన పెరుగుదలపై స్పందించిన సురేశ్ గోపి, లీటర్?కు సుమారు రూ.3.94 మేర పెరుగుదల ప్రభావం మాత్రమే వినియోగదారులపై పడిందన్నారు. అయితే ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు ధరలు తగ్గాయని చెప్పి వెంటనే ఆ పెరుగదలను వెనక్కి తీసుకోవడం సాధ్యం కాదని పేర్కొన్నారు. చౌకైన ముడి చమురును భారత్?కు తీసుకురావడనాకి హర్మూజ్ జలసంధి గుండా రవాణా చేయాల్సి ఉంటుందని, ప్రస్తుతం ఆ మార్గంలో నౌకల రాకపోకలు అధికంగా ఉండటంతో పరిస్థితులు సాధారణ స్థితికి చేరేందుకు కొంత సమయం పడుతుందని వివరించారు.

పశ్చిమాసియా యుద్ధ ప్రభావం

పశ్చిమాసియాలో ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి కొనసాగుతున్న యుద్ధ పరిస్థితుల కారణంగా చమురు కంపెనీలు తీవ్రంగా ప్రభావితమయ్యాయని సురేష్ గోపీ తెలిపారు. పెరిగిన వ్యయభారాన్ని కొంత మేర కేంద్ర ప్రభుత్వం భరించిందని చెప్పారు. ఈ ప్రక్రియలో కేంద్ర ప్రభుత్వానికి సుమారు రూ.12 వేల కోట్ల మేర నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. అధిక ఇంధన ధరల సమయంలో రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆదాయాన్ని తగ్గించుకునేలా పన్నుల్లో తగ్గింపు చేయలేదని, అయితే కేంద్ర ప్రభుత్వం, చమురు సంస్థలు వ్యవస్థను కొనసాగించాల్సిన బాధ్యతను నిర్వర్తించాయని అన్నారు.

కేరళలో ఎయిమ్స్ ఏర్పాటుపై వ్యాఖ్యలు

కేరళలో ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్?) ఏర్పాటు అంశంపైనా సురేష్ గోపీ స్పందించారు. ఎయిమ్స్ ఏర్పాటు సాధారణ కొనుగోలు ప్రక్రియ కాదని, దీనికి నిర్దిష్ట విధానాలను అనుసరించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుగా ఎయిమ్స్ కోసం గుర్తించిన ప్రదేశాల వివరాలను సంబంధిత కమిటీకి అందించాలని, అనంతరం ఆ ప్రదేశాలపై చర్చించి తుది నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఆరోగ్య మంత్రి కే మురళీధరన్ ఎయిమ్స్‌ను కేరళలో ఎక్కడైనా ఏర్పాటు చేయవచ్చని చేసిన వ్యాఖ్యల్లో కొంత స్పష్టత లోపించిందని సురేష్ గోపీ అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై చర్చించేందుకు తనను సంప్రదిస్తానని ఆరోగ్య మంత్రి చెప్పినప్పటికీ, ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ఆహ్వానం అందలేదని వెల్లడించారు.ఫిబ్రవరి నుంచి కొనసాగుతున్న పశ్చిమాసియా ఉద్రిక్తతలు ముగిశాయి. ఇటీవల ఇరాన్- అమెరికా మధ్య శాంతి ఒప్పందం కుదిరింది. తాజాగా ఇరు దేశాలు అధ్యక్షులు అవగాహన ఒప్పందంపై డిజిటల్ సంతకాలు కూడా చేశారు. ఈ ఒప్పందం కుదరడం వల్ల చమురు ధరలు కూడా పడిపోయాయి. అయితే ఈ యుద్ధం కారణంగా గత మూడు నెలలుగా చమురు ధరలు భారీగా పెరిగాయి. అంతేకాకుండగా చమురు సరఫరా వ్యవస్థలో ఏర్పడిన అంతరాయాలు ఏర్పాడ్డాయి. దీంతో ఈ ప్రభావం పూర్తిగా తొలగిపోవడానికి కొంత సమయం పట్టే అవకాశం ఉందని నిపుణులు అంటున్నారు. చమురు, సహజవాయు సరఫరాలు సాధారణ స్థితికి చేరాయని షిప్పింగ్, బీమా సంస్థలు పూర్తిగా నమ్మిన తర్వాతే ధరలు స్థిరపడే అవకాశముందని అంచనా వేస్తున్నారు.

# ప్రభుత్వ బడిలో కార్పొరేట్ విద్య

- **ఆదర్శంగా ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్**

**టీ మీడియా జూన్18, ఆరుట్ల** : రాష్ట్ర ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ స్కూల్(టీపీఎస్)ను తీర్చిదిద్దింది. ఈ సంవత్సరం ప్రారంభించనున్న వంద పాఠశాలలకు ఇదీ రోల్‌మోడల్. సీఎం రేవంత్‌రెడ్డి సర్కారు కలలకు ప్రతిరూపం. ప్రభుత్వం గతంలో ఆదర్శ పాఠశాలలు, గురుకులాలను అనేకం ప్రారంభించింది. అయితే ఈ పాఠశాలలకు టీపీఎస్?? భిన్నంగా ఉండటంతో ప్రజలందరి మన్ననలను అందుకుంటోంది. 30 మంది



సభ్యులు ఉండే తల్లిదండ్రుల కమిటీని రూ.15 కోట్ల వ్యయంతో తీర్చిదిద్దిన తీరు అపూర్వం. ఈ పాఠశాలను సీఎం రేవంత్‌రెడ్డి అధికారికంగా ప్రారంభించారు.

నేడు నాణ్యమైన విద్య పేదలకు అందని ద్రాక్షలా మారింది. ఈ నేపథ్యంలో నిరుపేద విద్యార్థులకు టీపీఎస్? ఆశాకిరణంలా మారింది. ఈ పాఠశాల పేద, మధ్య తరగతి వారికి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తోంది.

నాడు చాలీచాలని ఫర్నీచర్ - శిథిలమైన గదులు

ఒకప్పుడు ఆరుట్లలో ఒకే ప్రాంగణంలో ప్రాథమిక పాఠశాల, బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలు, మరో ఆదర్శ పాఠశాల ఉండేవి. చాలీచాలని ఫర్నీచర్?, శిథిలమైన గదులు, బోధనోపకరణాల కొరత, అంతంత మాత్రం చదువులు ఇదీ మొన్నటి వరకు ఇక్కడి పాఠశాలల పరిస్థితి. విద్యార్థుల కొరతతో బాలికల పాఠశాల మూతపడింది. అయితే మిగిలిన పాఠశాలల్లో సుమారు 600 మంది విద్యార్థులు ఉండేవారు.

నేడు ల్యాబ్‌లు - డిజిటల్ బోధన

అయితే తెలంగాణ పబ్లిక్ స్కూల్ పైలెట్ ప్రాజెక్టును అమలు చేయడానికి తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి ఆరుట్ల పాఠశాలను ఎన్నుకున్నారు. ఈ ప్రాంగణంలోని అన్ని పాఠశాలలను ఒకే గొడుగు కిందికి చేర్చారు. విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడం మొదలుపెట్టారు. గత సంవత్సరం జూన్ 12న పాఠశాల పునఃప్రారంభమయ్యాక టీపీఎస్ ప్రవేశాల కొరకు దరఖాస్తులు తీసుకున్నారు. కాగా దీనికోసం 2 వేల దరఖాస్తులు వచ్చాయి. అయితే అడ్మిషన్లను 1600కు పరిమితం చేశారు. కొత్తగా వచ్చిన వారిలో 72 శాతం మంది ప్రైవేట్ పాఠశాలల నుంచి వచ్చిన వారే ఉన్నారు. పాఠశాలలో ల్యాబ్‌లు, డిజిటల్ బోధన, ఆటలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తున్నారు.

కమిటీ పర్యవేక్షణలోనే పనులు

ఇబ్రహీంపట్నం టౌన్ సహా మండలంలోని ఇతర గ్రామాల నుంచి పాఠశాలకు వచ్చే విద్యార్థుల ఉన్నారు. ఈ నేపథ్యంలో వీరంతా రాకపోకలు సాగించేందుకు ఐదు బస్సులను ఏర్పాటు చేశారు. దీనికోసం విద్యార్థుల నుంచి నామమాత్రంగా రవాణా ఫీజు వసూలు చేస్తున్నారు. పాఠశాలలో ఏ అభివృద్ధి కార్యక్రమం చేయాలన్నా పేరెంట్స్ కమిటీ ఆమోదించాల్సి ఉంటుంది. దీనికోసం 30 మందితో కమిటీ ఏర్పాటు చేసి ప్రతి శనివారం సమావేశం ఏర్పాటు చేయనున్నారు. కమిటీ పర్యవేక్షణలో అన్ని పనులూ చేపడతారు. పాఠశాలలో ఖర్చు చేసే ప్రతి రూపాయికీ జవాబుదారీతనం ఉంటుంది.

ఇంటర్నేషనల్ స్కూల్ తరహాలో

ఇక్కడ వసతుల కోసం ప్రభుత్వం రూ.12 కోట్లు కేటాయించగా సోషల్ డెమోక్రటిక్ ఫోరం (ఎస్‌డీఎఫ్) రూ.3 కోట్లు విరాళంగా ఇచ్చింది. బాక్స్ క్రికెట్, ఫుట్‌బాల్, బాస్కెట్ బాల్ కోర్టుతో పాటు తదితర ఇండోర్, ఔట్ డోర్ గేమ్స్ మైదానాలు పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. రాత, పాఠ్య పుస్తకాలు అన్నీ ఉచితంగా ఇచ్చారు. ప్రీ ప్రైమరీ మొదలుకొని ఇంటర్ వరకు బోధన ఉంటుంది.

# ఆర్టీసి మహిళా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- **ప్రభుత్వంలో విలీన ప్రక్రియ చేయాలి**
- **ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆధ్వర్యంలో మహిళా సదస్సు**

**2026 జూన్ 18,ఖమ్మం:** తెలంగాణ ఆర్టీసీలో రీజనల్ మేనేజర్ స్థాయి అధికారి నుండి కండక్టర్ స్థాయి ఉద్యోగుల వరకు 4,500 మంది పైగా మహిళా ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల సానుభూతితో వ్యవహరించాలని ప్రభుత్వానికి,యాజమాన్యానికి విజ్ఞప్తి చేస్తూ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఖమ్మంలో జరిగిన ఆర్టీసీ శ్రామిక మహిళా సదస్సు అనేక తీర్మానాలను




ఆమోదించింది.గురువారం ఉదయం ఖమ్మం లోని కొండబోలు వెంకయ్య చౌదరి మీటింగ్ హాల్ లో డి.సరిత అధ్యక్షతన ఏర్పాటైన రాష్ట్ర స్థాయి ఆర్టీసీ మహిళా సదస్సు లో ఎస్.రమాదేవి వక్తలను వేదిక మీదికి ఆహ్వానించారు.ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి ప్రారంభోపన్యాసం చేస్తూ పురుషులతో సమానంగా మహిళా ఉద్యోగులు ప్రజా రవాణా సంస్థలో విధులు నిర్వహిస్తూ,కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ఉన్నారని శ్రామిక మహిళలుగా కుటుంబంలోనూ,విధి నిర్వహణలోనూ అనేక సమస్యలతో ఉన్న వారికి అండగా ఉండాల్సిన అవసరం అందరికీ ఉందన్నారు.మహిళలు రాత్రి సమయంలో కూడా పనిచేయాల్సిన పరిస్థితులు ఏర్పడతాయని అందుకని లేబర్ కోడ్ లను వ్యతిరేకించే పోరాటంలో మహిళలు ముందు భాగంలో నిలవాలని పిలుపునిచ్చారు.ప్రకృతి సిద్ధమైన అవసరాలకు గాను నెలకు మూడు రోజుల ప్రత్యేక సెలవులు మంజూరు చేయాలని,మహిళా కండక్టర్లకు ప్రత్యేక డ్యూటీ చార్ట్ ఏర్పాటు చేయాలని,రాత్రి 8 గంటల లోపు డ్యూటీ పూర్తయ్యే విధంగా డ్యూటీలను కేటాయించాలని,రాత్రి 8 గంటల తర్వాత బస్సు ఫెయిల్ అయితే మిగిలిన సర్వీస్ ను రద్దుచేసి మహిళా కండక్టర్ క్యాష్ రెమిట్ చేయుటకై తగు ఆదేశాలు జారీ చేయాలని,తనిఖీ అధికారుల్లో కొందరు ఉద్దేశపూర్వకంగా మహిళా కండక్టర్ పై చార్జిమెమోలు రాసి వేధింపులకు పాల్పడుతున్నారని,అటువంటి వాటిపై తగిన చర్యలు తీసుకొని మహిళా కండక్టర్లకు రక్షణ కల్పించాలని,ప్రతి డిపో,రీజియన్,జోనల్,హెడ్ ఆఫీస్ కేంద్రాలలో లైంగిక వేధింపుల నిరోధక కమిటీ" ఏర్పాటు చేయాలని,సర్కులర్ లో పేర్కొన్న విధంగా సంస్థేతర మహిళలను కమిటీలో నియమించాలని,లైంగిక వేధింపులపై ఆ కమిటీ ఇచ్చే నివేదికపై తగు చర్యలు తీసుకోవాలని పద్మావతి తను ప్రవేశ పెట్టిన నోట్ లో పేర్కొన్నారు.ఇంటీరియల్ రూటులలో మహిళా కండక్టర్ను పంపడం ఆపాలని,బస్సులలో ఆకతాయిల వేధింపుల దృష్ట్యా బస్సులలో సింగిల్ సీటును ఏర్పాటు చేయాలని,సమాజ అభివృద్ధిలో ఉద్యోగులుగా అనేక సమస్యలతో విధులు నిర్వహిస్తున్న మా సమస్యలను పరిష్కరించాలని చర్చల్లో పాల్గొన్న ప్రతినిధులు సమావేశం లో ప్రవేశ పెట్టిన తీర్మానాల నోట్ ను హర్షద్వనాల తో సమస్యల పరిషారం కోరుతూ ఆమోదించారు. సదస్సులో ప్రధాన వక్తగా పాల్గొన్న స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రాల శ్రీనివాసరావు ప్రసంగిస్తూ, ఆర్టీసీలో ఎక్కువ మంది మహిళా ఉద్యోగులు కండక్టర్లు గానే విధులు నిర్వహిస్తున్నారని కుటుంబ బాధ్యతలు ఒకవైపు,కండక్టర్ విధి నిర్వహణ మరోవైపు నిర్వహిస్తున్న వారికి వారు ఎదుర్కొనే సమస్యలు కూడా ఎక్కువగానే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కొందరు అరిచేతిలో స్వర్గం చూపారని,కానీ ఆర్టీసీ కార్మికుల సమస్యలు అందునా ఆర్టీసీలో మహిళా ఉద్యోగుల సమస్యలు ఏమీ తీరలేదన్నారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయటానికి ప్రభుత్వం ఆమోదించినందున ఆంధ్రప్రదేశ్ లో విలీనం సందర్భంగా సమస్యలు వచ్చినట్లుగా తెలంగాణ విలీనంలో రావద్దన్నారు.అందుకనే సమస్యలు లేకుండా విలీనం కోసం,సంపూర్ణ ఉద్యోగ భద్రత కోసం కేటగిరీల వారీగా సదస్సులు నిర్వహించి ఆర్టీసీ ఉద్యోగులు,కార్మికుల నుండి వస్తున్న అభిప్రాయాలను తెలుసుకుంటున్నామని వాటిని ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి,యాజమాన్యానికి నివేదిస్తున్నామని తెలిపారు.ఖమ్మం లో జరిగిన ఆర్టీసీ శ్రామిక మహిళా సదస్సు జయప్రదం కోసం కృషి చేసిన అన్ని కమిటీలకు హాజరైన మహిళా కార్మికులకు అభినందనలు తెలిపారు.